కొనసాగుతున్న 'పది' పరీక్షలు

ఖలీల్‌వాడి/ మోస్రా (చందూర్), మార్చి 21 : జిల్లావ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 21,933 మంది విద్యార్థులకు 21859 మంది హాజరు కాగా.. 74 మంది గైర్హాజరైనట్లు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. స్క్వాడ్స్, ప్రత్యేక అధికారులు కేంద్రాలను తనిఖీ చేశారు. మోస్రా మండలకేంద్రంలో పరీక్షా కేంద్రాన్ని ఎస్సై కృష్ణకుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

రివాల్యుయేషన్, రీకౌంటింగ్‌కు ఫీజు చెల్లించాలి

డిచ్‌పల్లి, మార్చి 21 : టీయూ పరిధిలోని డిగ్రీ సీబీసీఎస్ 1, 3, 5వ, సెమిస్టర్ రెగ్యులర్, 2, 4, 6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు రాసిన విద్యార్థులు పేపర్ల రీవాల్యుయేషన్ చేయించుకునేందుకు ఈనెల 28లోగా ఫీజు చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారిణి అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క పేపర్ రీవాల్యుయేషన్ రూ.500, రీకౌంటింగ్‌కు రూ.300 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

టీయూలో వ్యాసరచన పోటీలు

డిచ్‌పల్లి, మార్చి 21 : టీయూలోని ఆర్ట్స్ కళాశాలలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో 'దేశ ప్రస్తుత పరిస్థితులు – భగత్‌సింగ్ ఆలోచనతో పరిష్కారం' అంశంపై గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా పోటీలు నిర్వహించినట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేశ్, పీవైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి నవీన్‌కుమార్ తెలిపారు. టీయూ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో శుక్రవారం నిర్వహించిన వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు.

కవి సమ్మేళనం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కాసర్ల నరేశ్‌రావు

సుభాష్‌నగర్, మార్చి 21 : నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గురువారం కవి సమ్మేళనం నిర్వహించారు. కవిత్వం యొక్క ప్రాముఖ్యతను వక్తలు కొనియాడారు. యువత సాహిత్యంపై మక్కువ పెంచుకొని, కవితలను రూపొందించాలని సూచించారు. కవులు కాసర్ల నరేశ్‌రావు, సాయిబాబు, దారం గంగాధర్, సిర్పలింగం చదివి వినిపించిన కవితలు ఆకట్టుకున్నాయి.

ఇంటి పన్ను వసూలు కోసం స్పెషల్‌డ్రైవ్

మోస్రా (చందూర్)/, రుద్రూర్, మార్చి 21 : ఇంటి పన్ను వసూలు కోసం అధికారులు గురువారం స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. మోస్రా మండలకేంద్రంలో ఎంపీవో రఫీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి, ఇంటి, కుళాయి బిల్లులను వసూలు చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలో డీఎల్పీవో సాయిబాబా, ఎంపీవో సాయిలు సమక్షంలో ఇంటి పన్ను వసూలు చేశారు. ఒక్కరోజే రూ. 2,50,347 పన్ను వసూలైనట్లు ఎంపీవో సాయిలు వెల్లడించారు. ఈ నెలాఖరు వరకు స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని, పన్నులు చెల్లించాలని కోరారు.

సైనిక్ ప్రవేశపరీక్షలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

■ అభినందించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఖలీల్‌వాడి, మార్చి 21 : ఇటీవల నిర్వహించిన ఆలిండియా సైనిక్‌స్కూల్ ప్రవేశపరీక్ష –2024లో జిల్లాకేంద్రానికి చెందిన వర్షిత్ వర్మ, శాన్విరెడ్డి, పూర్ణచందర్ రాష్ట్రస్థాయిలో మొదటి, రెండవ, ఐదో ర్యాంకులు సాధించారు. విద్యార్థులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం అభినందించారు. వర్షిత్‌వర్మ 300 మార్కులకుగాను 274 మార్కులు (జాతీయస్థాయిలో 373వ ర్యాంకు), శాన్విరెడ్డి 274 మార్కులు (జాతీయస్థాయిలో 412వ ర్యాంకు), పూర్ణచందర్ 244 మార్కులు సాధించారు. వర్షిత్‌వర్మ రూబిక్స్ క్యూబ్, డాన్స్, స్పీడ్ క్యాలిక్యులేషన్‌లో, శాన్విరెడ్డి క్రికెట్, స్విమ్మింగ్, స్కేటింగ్, రన్నింగ్‌లో ప్రతిభ కనబర్చారని కలెక్టర్ తెలిపారు. పూర్ణచందర్ జాతీయస్థాయి 6వ ఆర్‌జీఎఫ్ఐ (రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2019–2020) కరాటే పోటీలో నంబర్ వన్ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు నిజామాబాద్‌లోని ఐ5 కోచింగ్ సెంటర్‌లో ప్రతిరోజూ 2 గంటలు మూడు నెలల పాటు శిక్షణ ఇప్పించారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రవివర్మ సూచనల మేరకు మూడు నెలల పాటు స్కూల్‌కు సెలవు పెట్టి ఆలిండియా సైనిక్ స్కూల్ పరీక్షలకు ఫుల్‌టైం కోచింగ్ ఇప్పించారు.

జీజీహెచ్‌లో క్లబ్ ఫుట్ వ్యాధిపై శిక్షణ

ఖలీల్‌వాడి, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో పిల్లల్లో పుట్టుకతో లోపంగా ఉండే క్లబ్ ఫుట్ (వంకర పాదాల) వ్యాధి సమస్యలు, చికిత్స విధానాలపై ఎముకల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్స్, వైద్యులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అమెరికా నుంచి డాక్టర్ కార్టన్ బ్రూస్ స్మిత్.. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులకు శిక్షణ ఇచ్చారు. 50 మంది వైద్యులు పాల్గొనగా.. ఎముకల విభాగాధిపతి డాక్టర్ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో కిరణ్ సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు ఇందిర, ప్రతిమారాజ్, సూపరింటెండెంట్ నరేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ కార్టన్ బ్రూస్ స్మిత్‌ను సన్మానిస్తున్న వైద్యులు

రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్‌ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతోపాటు వివిధ జిల్లాల రెడ్‌క్రాస్ కార్యవర్గం, పాలకమండలి సభ్యులు గురువారం కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు, వలంటీర్ల వివరాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. – ఖలీల్‌వాడి, మార్చి 21

ధూప దీప నైవేద్య రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు

సుభాష్‌నగర్, మార్చి 21 : ధూప దీప నైవేద్య పథకం నూతన రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నుంచి ఇద్దరికి చోటు లభించింది. వర్నికి చెందిన చంద్రప్ప, భీంగల్‌కు చెందిన శ్యాంసుందర్ శర్మను ఈసీ మెంబర్లుగా గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దౌల్తాబాద్ వాసుదేవ శర్మ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్తగా ఎంపికైన ఆలయ అర్చకులకు అక్టోబర్ నుంచి రావాల్సిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ధూపదీప అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

భీమ్‌గల్, మార్చి 21: ఓ కేసు విషయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తనపై ఎస్సై హరిబాబు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా కాలర్ పట్టుకొని ఇడ్చుకెళ్లాడని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పర్స నవీన్ డీజీపీ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవహక్కుల సంఘానికి, పోలీస్ కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈనెల 18న మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన తన బంధువుల కేసు విషయంపై తాను పోలీస్‌స్టేషన్‌కు వెళ్లానని తెలిపారు. కేసు విషయంపై ఎస్సైని అడగగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఐ కాపీని ఇవ్వాలని కోరడంతో కోర్టుకు పంపామని ఎస్సై బదులిచ్చారని తెలిపారు. ఫిర్యాదు చేసినట్లు కనీసం రసీదు ఇవ్వాలని కోరగా ఎస్సై కోపోద్రిక్తుడయ్యాడని పేర్కొన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని అనడంతో దళిత ప్రజాప్రతినిధినైన తనపై ఎస్సై దురుసుగా మాట్లాడుతూ తన కాలర్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అందరూ చూస్తుంగానే లాకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సైపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ నెల18 జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజీ ఇవ్వాలని కోరుతూ సమాచారహక్కు చట్టం కింద పోలీస్ స్టేషన్‌లో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పర్స నవీన్ దరఖాస్తు అందజేశారు.

విఠలేశ్వరాలయ వార్షికోత్సవాలు సంపూర్ణం

హోమం నిర్వహిస్తున్న వేదపండితులు, పాల్గొన్న మధుసూదనానంద సరస్వతీ స్వామి

రుద్రూర్, మార్చి 21 : మండలకేంద్రంలోని విఠలేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు గురువారంతో సంపూర్ణమయ్యాయి. ఆలయ కమిటీ మూడు రోజుల వైభవంగా ఉత్సవాలను నిర్వహించారు. మూడో రోజు హోమం, రుక్మిణీ విఠలేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీ క్షేత్రం నాచారం గుట్ట పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతీ స్వామి హాజరై భక్తులకు ప్రవచనాలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన సీతారామచంద్రస్వామి సుందరకాండ పారాయణం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, కార్యదర్శి గెంటిల సాయిలు, పూజారి రాముశర్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కల్యాణ మండపంలో బార్ నిర్వహణ

9 మందిపై కేసు, నిర్వాహకునికి 4 రోజుల జైలుశిక్ష

వినాయక్‌నగర్, మార్చి 21 : నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గూపన్‌పల్లిలో ఉన్న మోటాడిరెడ్డి కల్యాణ మండపంలో అక్రమంగా బార్ నిర్వహిస్తున్న సమాచారంతో ట్రైనీ ఐపీఎస్ చైతన్యారెడ్డి సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి దాడి చేశారు. కల్యాణ మండపం లోపల గ్రామానికి చెందిన జి.నరేందర్ గౌడ్ టేబుల్, కుర్చీలు వేసి నిర్వహిస్తున్న బార్‌లో పలువురు మద్యం తాగుతున్నట్లు గుర్తించారు. నిర్వాహకుడితోపాటు అక్కడ మద్యం తాగుతున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మహేశ్ వెల్లడించారు. వారిని నిజామాబాద్ కోర్టులో గురువారం హాజరుపర్చగా నిర్వాహకుడికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు.

బెల్టుషాపుపై దాడి

జక్రాన్‌పల్లి, మార్చి 21 : మండలంలోని చింతలూరులో బెల్టుషాపుపై దాడి చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. గ్రామానికి చెందిన అమరగోని రఘువీర్ అనుమతులు లేకుండా ఇంటి వద్ద మద్యం విక్రయించగా.. దాడి చేసి 10.6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

డౌన్ సిండ్రోమ్‌తో శారీరక, మానసిక రుగ్మతలు


దివ్యాంగ విద్యార్థులతో వైద్యులు

ఖలీల్‌వాడి, మార్చి 21 : పుట్టుకతో శరీరానికి కావాల్సిన హార్మోన్ సిండ్రోమ్‌లు తక్కువగా ఉండడంతో డౌన్ సిండ్రోమ్ బారిన పడి.. శారీరక, మానసిక రుగ్మతలకు గురవుతారని పిల్లల వైద్యనిపుణులు దామోదర్, శ్రీకాంత్, బాలేశ్ నేతి, శ్రీశైలం అన్నారు. జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని గురువారం నిర్వహించగా.. వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. డౌన్ సిండ్రోమ్ బారిన పడి జన్మించిన చిన్నారులను ప్రేమగా చూసుకోవాలని, గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని తెలిపారు. దివ్యాంగ చిన్నారులకు సేవలు అందిస్తున్న స్నేహ సొసైటీ కృషిని అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్‌ప్రిన్సిపాల్, రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర క్రీడా సాంస్కృతిక వైజ్ఞానిక పోటీలు ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ఇందిర

సారంగాపూర్, మార్చి 21 : రూరల్ మండలంలోని మేఘన దంత వైద్యకళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే అంతర్రాష్ట్ర క్రీడా సాంస్కృతిక వైజ్ఞానిక పోటీలను నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడ, సాంస్కృతిక వైజ్ఞానిక రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి 22 డెంటల్ కళాశాలలకు చెందిన 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్యాణ్, హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనూ నాయక్, ఆర్గానిక్ సెక్రటరీ డాక్టర్ సాంబశివరావు, వైద్యులు లక్ష్మణ్, సాయిచంద్, ప్రవీణ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల తనిఖీ

నందిపేట్/రెంజల్, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నందిపేట్ మండలంలోని ఉమ్మెడ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌ను గురువారం ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఆనంద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సిబ్బంది ఉన్నారు.

తనిఖీలు చేపట్టాలి

రెంజల్, మార్చి 21: అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు వద్ద నిరంతరం తనిఖీలు చేపట్టాలని బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ సిబ్బందిని ఆదేశించారు. రెంజల్ మండలం కందకుర్తి సమీపంలోని అంతర్రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఎంఏ. ఖలీం, గిర్దావర్ రవి ఉన్నారు.

ఉమ్మెడ వద్ద రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత


పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

భీమ్‌గల్, మార్చి 21: గౌన్‌గొప్పుల ఉన్నత పాఠశాలకు 2012–13 బ్యాచ్ విద్యార్థులు వారి మిత్రుడు ఇందపురం దినేశ్ జ్ఞాపకార్థం రూ.43 వేల విలువ గల సౌండ్ సిస్టంను, రూ.8,300 విలువగల రెండు వైర్‌లెస్ మైక్‌లను గురువారం అందించారు. వారిని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

గురుకుల విద్యార్థులకు అభినందనలు

విద్యార్థులతో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి

మాక్లూర్, మార్చి 20: దాస్‌నగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థినులు తెలంగాణ కామర్స్ అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన బుధవారం పేరణ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లావణ్య గురువారం తెలిపారు. విద్యార్థినులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి చేతుల మీదుగా బహుమతులను అందుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

సంక్షిప్తంగా..

● **అంత్యక్రియలకు ఆర్థిక సహాయం** – కోటగిరి, మార్చి 21 : పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన శాంతవ్వ అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. అంత్యక్రియల నిర్వహణ కోసం స్థానిక ఎంపీటీసీ ఉమారాంబాబు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

● **ఎస్సైకి సన్మానం** – ధర్పల్లి, మార్చి 21 : ధర్పల్లి ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై విక్రమ్‌ను మండలంలోని ట్రస్మా ప్రతినిధులు గురువారం సన్మానించారు. ట్రస్మా మండల అధ్యక్షుడు సురేశ్, మాన్‌సింగ్, శ్రీకాంత్, దత్తు, మహేందర్, సాయి పాల్గొన్నారు.

● **పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు** – జక్రాన్‌పల్లి, మార్చి 21 : మండలంలోని మునిపల్లిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు వేశారు. టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిణి శిరీష సూచించారు.

● **సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలి** – డిచ్‌పల్లి, మార్చి 21 : టీయూలో రూ.18 కోట్లతో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. సైన్స్ బిల్డింగ్‌కు పగుళ్లు ఏర్పడ్డాయని, పనులు నాణ్యతా ప్రమాణాలతో జరగడం లేదని, నత్తనడకన పనులు సాగుతున్నాయని రిజిస్ట్రార్ యాదగిరికి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు.

● **రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక** – సిరికొండ, మార్చి 21 : ఈనెల 11న ఆర్మూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థి వర్షిత్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ప్రిన్సిపాల్ నర్సయ్య వర్షిత్‌ను గురువారం అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అలైర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించే 8వ రాష్ట్రస్థాయి అండర్–14, సాఫ్ట్‌బాల్ పోటీల్లో వర్షిత్ పాల్గొననున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **ఘనంగా కళార్చన** – సుభాష్‌నగర్, మార్చి 21 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ శ్రీ జ్ఞానసరస్వతీ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో కళార్చన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నటరాజ రామకృష్ణ 101వ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు పేరిణి నృత్య ప్రదర్శన, కర్ణాటక సంగీతం, హిందుస్థానీ గాత్ర కచేరి ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, స్వప్నారాణి, అనిత, జయప్రద, విద్యార్థులు పాల్గొన్నారు.

● **పశువులకు వ్యాధి నిరోధక టీకాలు** –వేల్పూర్/మాక్లూర్, మార్చి 21: వేల్పూర్ మండలంలోని రామన్నపేట్ గ్రామంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలను పశు వైద్యాధికారి సంతోష్‌రెడ్డి వేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని ధర్మోరా గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్ పాండే, ఉమామసాహెర్ వేశారు.

● **ఏడుగురు గైర్హాజరు** – శక్కర్‌నగర్, మార్చి 21: బోధన్‌తోపాటు, బోధన్, సాలూరా మండలాల్లో కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలకు గురువారం ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో నాగనాథ్ తెలిపారు. 13 కేంద్రాలకు గాను 2910 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 2903 హాజరయ్యారని ఆయన వెల్లడించారు. పెంటాకుర్దు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ప్రత్యేక పర్యవేక్షణాధికారి రామారావు తనిఖీ చేశారు.

● **నిలిచిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ**– నవీపేట, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నిలిచిపోయింది. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ చాలా ఇండ్లకు వర్తించక పోవడంతో అర్హులైన వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి వారు ప్రజాపాలన హెల్ప్ డెస్కుల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాల జారీ చేసింది. అంతలోనే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో దరఖాస్తుల స్వీకరణ నిలిచిపోయింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత దరఖాస్తుల స్వీకరణ నిరంతరంగా కొనసాగుతుందని ఎంపీడీవో నాగనాథ్ పేర్కొన్నారు.

● **పేకాట స్థావరంపై దాడి** – ఆర్మూర్‌టౌన్, మార్చి21: పట్టణంలోని శ్రీరామ కాలనీలో పేకాటస్థావరంపై ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

● **సన్మానం** –వేల్పూర్, మార్చి 21: కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మానాల మోహన్‌రెడ్డిని గురువారం కాంగ్రెస్ నాయకులు సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

● **ఘనంగా లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణం** వేల్పూర్, మార్చి 21: పడిగెల్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు రఘురామాచార్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Dadime Latha W/o Dadime Ravindhar, Age 38 Yrs, Occ:Business, R/o H.No.1-82, Babapur (V) Bheemgal (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Dadime Ravindhar S/o Rathnayya. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Collapsed House bearing G.P.No.(3-30) (Assessment No.218) present Open place for residential purpose only in situated at Babanagar Village of Bheemgal Mandal, Nizamabad Dist, within the limits of Gram Panchayat Babanagar, under the jurisdiction of Regn.Sub Dist Bheemgal and Regn. Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.89/2022 Dt.05.01.2022 SRO Bheemgal)

Admeasuring Total Site Area=(39'-10"+42'-10"/2X37'-7"+37'-3"/2)=(1546.36)SQFTS-OR-(171.81) SQ YDS-OR-(143.65)SQMTRS.

Bounded as below : **North:** 18'-0" wide road **South:**House of Khairunnisa,**East:** House of K.Suresh,**West:** Open Place of Patel

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad. Cell: 9848094409

పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో బస్వంత్‌రావు

బోధన్ రూరల్, మార్చి 21: సాలూరా మండల కేంద్రంలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని సీఈవో బస్వంత్‌రావు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు తమ పంటను విక్రయించవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు నాయకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కమ్మర్‌పల్లి, మార్చి 21: విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ కుట్టే సౌకర్యాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కుంట గంగాధర్ కోరారు. గురువారం స్థానిక రైతు వేదికలో ఔత్సాహిక మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 2933 మంది విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను స్థానిక డ్వాక్రా మహిళలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఒక్కో యూనిఫామ్‌కు రూ. 50 చెల్లించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఏపీఎం గంగాధర్

నిత్యావసర సరుకుల పంపిణీ

బోధన్, మార్చి 21: బోధన్‌కు చెందిన అబ్దుల్ ఖాదర్ జిలానీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు రంజాన్ సందర్భంగా నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. మత పెద్ద అబ్దుల్ బాఖీ ఫియా చేతుల మీదుగా సుమారు 26 మందికి సరుకులను అందజేశామని ఆ సొసైటీ చైర్మన్, సోషల్ వర్కర్ సనాపటేల్ తెలిపారు.


సరుకులు పంపిణీ చేస్తున్న మతపెద్ద

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఏర్గట్ల, మార్చి 21 : మండలంలోని తొర్తి శివారులో కాకతీయ కాల్వలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్సై మచ్చేందర్ రెడ్డి గురువారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. కాకతీయ కాల్వలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి గజ ఈతగాళ్లతో బయటికి తీయించారు. మృతి చెందిన వ్యక్తికి 45 ఏండ్ల వయస్సు ఉంటుందని, మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ దవాఖాన మార్చురీకి పంపినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I,SUSHEEL KUMAR S/O NALLANNA H.NO:1-98,GOVINDPET,ARMOOR(M), NZB(D) ,CHANGED MY SURNAME & NAME AS BANTU SUSHEEL KUMAR

NTZ-324632

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పౌష్టికాహారం తీసుకోవాలి


ఎడపల్లిలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీడీపీవో జానకమ్మ


ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో అన్నప్రాసన..


బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో..

ఎడపల్లి/ ఏర్గట్ల/ బాల్కొండ/ ఆర్మూర్‌టౌన్/ మాక్లూర్/ ఇందల్వాయి, మార్చి 21: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమైని సీడీపీవో జానకమ్మ అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో జానకమ్మ, సూపర్‌వైజర్ విజయరాణి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గంగామణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. పోషకాహర వారోత్సవాల్లో భాగంగా ఏర్గట్ల మండలంలోని తొర్తి అంగన్‌వాడీ కేంద్రంలో వారోత్సవాలను నిర్వహించారు. సూపర్‌వైజర్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, శైలజ పాల్గొన్నారు. బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రీ స్కూల్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం కార్డులను అందజేసి తల్లిపాల ప్రాముఖ్యతపై సూపర్‌వైజర్ శ్రీదేవి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిట్టాపూర్, బోదేపల్లి, వన్నెల్(బి), అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నార.

ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించామని సూపర్‌వైజర్ వెంకట రమణమ్మ తెలిపారు.

మాక్లూర్ మండలంలోని కల్లడి, డీకంపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జైక్రాంతి మాట్లాడారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధి కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునిత, జీపీ కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో ఉన్న రైతువేదికలో మండల స్థాయి పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మండల విస్తీర్ణాధికారి శంకర్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.